క్లుప్తంగా

అల్లా కరుణ, రక్షణ అందరిపై ఉండాలి

మంత్రి హరీశ్‌రావు



ప్రశాంత్‌నగర్ (సిద్దిపేట): అల్లా కరుణ, రక్షణ అందరిపై ఉండాలని ఉండాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు మంత్రి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఉన్న దానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీక రంజాన్ మాసం అన్నారు. ఎండల తీవ్రత పెరిగిందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



చేర్యాల(సిద్దిపేట): బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఆత్మీయ సమ్మేళనాలకు మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మార్కెట్ చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 24న దూల్మిట్ట, 27న చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, 28న కొమురవెల్లి, 29న చేర్యాల పట్టణ కేంద్రం, ఏప్రిల్ 5న మండల పరిధిలోని ఆకునూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఎంపీపీ మాలోతు లక్ష్మి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రిలో మౌలిక వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హాస్పిటల్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రజలు డాక్టర్ల సలహాలు, సూచనలు మేరకు వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్యాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సాంబరాజు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు లింగాల శ్రీనివాస్, రైతు సమన్వయ కో–ఆర్డినేటర్ కందుల రాంరెడ్డి, నాయకులు భీలునాయక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్డి జేఏసీ నాయకులు

సిద్దిపేటకమాన్: రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న నిరసన దీక్ష పోస్టర్‌ను పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, రామలింగారెడ్డి, శశికలరెడ్డి, అరుణారెడ్డి, మమతరెడ్డి, రాజిరెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం



నగదు అందిస్తున్న తిరుపతిరెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన బీజేపీ నాయకుడు గన్నెబోయిన నర్సింహులు కుటుంబానికి బీజేపీ నాయకుడు ముక్కెర తిరుపతిరెడ్డి రూ.50వేలు ఆర్థికసాయాన్ని గురువారం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దండ్యాల వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఎల్‌ఎన్ రెడ్డి, బురుగు సురేశ్‌గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సనాది భాస్కర్, రాజు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ప్రారంభం

మర్కూక్(గజ్వేల్): మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో చౌకధరలల దుకాణాన్ని గురువారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య, ఎంపీటీసీ ధనలక్ష్మీ, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, డీలర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు బిల్లులు రావడం లేదు

నంగునూరు మండల సభలో ప్రజాప్రతినిధుల ఆవేదన



మాట్లాడుతున్న ఎంపీపీ అరుణాదేవి

నంగునూరు(సిద్దిపేట): గ్రామంలో అభివృద్ధి పనులు చేసి ఏళ్లు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని, తమ సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన నంగునూరు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలయ్యామన్నారు. సూపర్‌వైజర్ల పర్యవేక్షణ లేక అంగన్‌వాడీ కేంద్రాలు అస్తవ్యస్తంగా మారాయని ఆరోపించారు. విద్యుత్ బిల్లులు వసూల్ చేయడంలో ఉన్న శ్రద్ధ కరెంట్ సమస్యలపై లేదని ఏఈ ప్రభాకర్‌ను నిలదీశారు. ఎంఈఓ దేశిరెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు మూడు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సారయ్య, రమేశ్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యం ఖూనీ

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు(సిద్దిపేట): అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ రోపించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీకి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో చేపట్టే నిరుద్యోగ నిరసన దీక్షకు పిలుపునివ్వడంతో గురువారం ఉదయం కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి గణేశ్, నాయకులు జంగిటి శ్రీనివాస్, చిరంజీవి, అజ్జు యాదవ్‌లతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకొని ప్రతిపక్షాలను అణిచి వేస్తుందన్నారు. ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదన్నారు.

తొగుట(దుబ్బాక): ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేపట్టిన దీక్షలకు తరలివెళ్తున్న మండల కాంగ్రెస్ నాయకులను గురువారం తొగుట పోలీసులు అరెస్ట్ చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనాకర్‌రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు బాలమల్లు, ఉప్పలయ్య, సుధాకర్‌రెడ్డి, స్వామి, విష్ణు ఉన్నారు.

గజ్వేల్‌రూరల్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమానికి తరలివెళ్లకుండా ముందస్తుగా గజ్వేల్ పట్టణంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, నాయకులు రాంరెడ్డి, స్వామి, షాబొద్దీన్ తదితరులను అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు.

సిద్దిపేటరూరల్: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్తారని ముందస్తుగా నారాయణరావుపేట మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులను ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఇలాంటి ముందస్తు అరెస్టులు ఎన్ని చేసినా కాంగ్రెస్‌ను అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్‌మెన్ సెక్రటరీ గౌటి బాబేశ్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుండుకాడి నరేశ్, బింగి యాదగిరి తదితరులు ఉన్నారు.

సిద్దిపేటకమాన్: టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీ బాధ్యులైన వారిని, వారితో సంబంధం ఉన్న వారిని ప్రజాకోర్టులో బహిరంగంగా శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సిట్ విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేయడంతో హైదరాబాద్ తరలి వెళ్తారన్న సమాచారం మేరకు సిద్దిపేట కాంగ్రెస్ నాయకులను గురువారం ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అత్తు, కలిముద్దీన్, చంద్రం, మున్నా, యాదగిరి తదితరులు ఉన్నారు.

రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలి



డయాలసిస్ సెంటర్‌లో సిబ్బందితో డీమెడ్ హెల్త్‌కేర్ ప్రతినిధులు

సిద్దిపేటకమాన్: సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో డయాలసిస్ సేవలు అందిస్తున్న సెంటర్‌ను డీమెడ్ హెల్త్‌కేర్ ప్రతినిధులు తమ్మిశెట్టి శ్రీనివాస్, సుప్రియ, కిషోర్, రాము గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సెంటర్‌లో ఉన్న ఏసీని మరమ్మతు చేయించామని, సెంటర్‌లో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. డయాలసిస్ కోసం వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జి షాహిద్, సిబ్బంది రాజు పాల్గొన్నారు.

బాలాజీ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దుబ్బాకటౌన్: దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు తన జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రఘునందన్‌రావు జన్మదిన వేడుకలను బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

తండాలను జీపీలుగా ఏర్పాటు చేయాలి



ఆందోళన చేస్తున్న తండావాసులు

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండలంలోని కుందనవానిపల్లి, గండిపల్లి గ్రామాల్లోని చౌటకుంట, సరిరాంతండా, పంచరాయితండాలను వెంటనే నూతన గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మాలోతు నర్సింహానాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం తండాల్లో గిరిజనులంతా రోడ్డుపై నిలబడి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తండాలను జీపీలుగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమిస్తామని నినాదాలు చేశారు. ఆయా తండాల్లో జనాభా 635కుపైగా ఉంటారన్నారు. గతంలోనే ఈ తండాలు జీపీలుగా ఏర్పాటు కావాల్సి ఉండగా గండిపల్లి రిజర్వాయర్ పేరుతో చేయలేదని వాపోయారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వానికి నివేదికలు పంపి జీపీలుగా ప్రకటించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలబాట పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా తండాల నాయకులు మాలోతు రవి, సక్కుబాయి, నాగమ్మ, నీలా, మాలోతు నరేశ్, ఆంజనేయులు, భూక్య దశ్రు, చందు పాల్గొన్నారు.

సతత్ వికాస్ పురస్కారాల తిరస్కరణ

ఎంపీడీఓపై సర్పంచ్‌ల ఆగ్రహం



ప్రశంసపత్రాన్ని తిరిగి అందించి, శాలువాతో ఎంపీడీఓను సన్మానిస్తున్న సర్పంచ్ రజితయాదగిరి

మద్దూరు(హుస్నాబాద్): సతత్ వికాస్ పురస్కారాల ఎంపిక పారదర్శకంగా లేదని, 9 విభాగాల్లోకి గాను తమను కొన్ని విభాగాల్లో మాత్రమే ఎంపిక చేశారని ఆరోపిస్తూ తమకు అందించిన సతత్ వికాస్ పురస్కార్‌లను పలువురు సర్పంచ్‌లు తిరస్కరించారు. మద్దూరు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. 9 విభాగాలకు గాను వివిధ గ్రామాలను ఎంపిక చేసి సర్పంచ్, కార్యదర్శులకు సన్మానం చేసి, ప్రశంస పత్రాలను అందించారు. అయితే అవార్డుల ఎంపిక సక్రమంగా లేదని వల్లంపట్ల, బైరాన్‌పల్లి, బెక్కల్ సర్పంచ్‌లు రజితయాదగిరి, శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజులు అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు మండలానికి వస్తే తమ గ్రామాల్లోని అభివృద్ధి పనులు చూపించి మార్కులు ఇస్తే ఎంపీడీవో పురస్కారంలో మాత్రం తమ గ్రామాలను ఎంపిక చేయకపోవడం ఏమిటని విమర్శించారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే తీర చూస్తే పురస్కారాలు వారికి నచ్చిన విధంగా ఎంపిక చేశారని వాపోయారు. అనంతరం తమకు సన్మానం చేసిన శాలువాలతోనే తిరిగి ఎంపీడీఓకు సన్మానం చేసి, పురస్కారాలను తిరిగి అందించి నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో కార్యదర్శుల పనితీరు బాగుందని, గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు తమ సొంత డబ్బులు ఖర్చు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. మండల ఎంపీడీఓ శ్రీనివాస్‌గౌడ్ ఈ విధంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. గ్రామాల్లో తిరిగి పర్యటించి అర్హులకు సరైన విభాగాల్లో పురస్కారాలు అందించాలని ఎంపీడీఓను హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు యాదగిరి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు వర్గల్ తైబజార్ వేలం పాట

వర్గల్(గజ్వేల్): మండల కేంద్రం వర్గల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను శుక్రవారం ఉదయం 10 గంటలకు తైబజార్ బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని సర్పంచ్ గోపాల్‌రెడ్డి తెలిపారు. పాటాదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

◆ ఇంటి పన్నులు తగ్గించాలి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో విధిస్తున్న అధిక పన్నులు తగ్గించాలని కోరుతూ టీడీపీ నాయకులు గురువారం అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల నాయకుడు రాజు, ఉపాధ్యక్షుడు బాల్‌నర్సయ్య, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎక్బాల్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

◆ ఆయిల్‌పామ్ పంటల పరిశీలన

వర్గల్(గజ్వేల్): మండలంలోని వర్గల్, చౌదరిపల్లి గ్రామాలను గురువారం జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ సందర్శించారు. ఆయా గ్రామాల్లో సాగుచేసిన ఆయిల్‌పామ్ పంటను పరిశీలించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్‌పామ్ సాగు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట జెడ్పీటీసీ బాలూయాదవ్, ఏఈఓ భారతి, క్రాంతి ఉన్నారు.

◆ గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్‌లో రూ.10లక్షలతో గ్రంథాలయం, రూ.10లక్షలతో విలేజ్ హబ్(కూరగాయల మార్కెట్), రూ.50లక్షలతో ఏర్పాటు చేయనున్న ఐస్‌మేకింగ్ యూనిట్లకు గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, ప్యాక్స్ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శం భగత్‌సింగ్



జగదేవ్‌పూర్(గజ్వేల్): తిగుల్‌లో భగత్‌సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): భావితరాలకు భగత్‌సింగ్ ఆదర్శమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిగుల్ గ్రామంలో భగత్‌సింగ్, గురుదేవ్, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్, సర్పంచ్ భానుప్రకాశ్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, రైతుబంధు మండల కో–ఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో బలిదాన్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాల వద్ద నినాదిస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్‌వర్ధన్, నగర విస్తారక్ లక్ష్మీపతి, కార్యదర్శి పవన్, బాధ్యులు సాయికిరణ్, గోరఖ్, రాకేశ్, భవానీ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహేశ్, సంఘం పట్టణ అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శి హిమవంత్, గర్ల్స్ కన్వీనర్ వైష్ణవి, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, సహాయ కార్యదర్శి ప్రదీప్, కళాశాల కమిటీ అధ్యక్షుడు గణేశ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌ససింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు తమదైన ముద్ర వేశారని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాయికుంట మంజు, సాయి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు అందె అశోక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని ముస్త్యాల, ఆకునూరు గ్రామాల్లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యుడు భూమయ్య, మండల కార్యవర్గ సభ్యుడు బాల్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్, ఏఐటీయూసీ నాయకులు బాబు, భద్రయ్య, చంద్రశేఖర్, సురేందర్, కిష్టయ్యపాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదిక్ అన్నారు. గురువారం దుబ్బాకలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, స్వామి, వినీత్, యాకూబ్, ప్రశాంత్ ఉన్నారు.

బ్రహ్మోత్సవాల్లో తైబజార్ వేలం రూ.8.67లక్షలు



బెజ్జంకిలో వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో తైబజార్, తదితర విక్రయాల కోసం గురువారం నిర్వహించిన వేలం పాటల్లో రూ.8.67లక్షలు ఆదాయం లభించింది. సిద్దిపేట శరభేశ్వరస్వామి ఆలయ ఎండోమెంట్ అధికారి రవి కుమార్ సమక్షంలో జరిగిన వేలం పాటలో టెంకాయ విక్రయాలకు 1.76 లక్షలు, ప్రసాద విక్రయాలకు 4.20లక్షలు, తైబజార్‌కు 1.01లక్ష, దైవ దర్శనం టికెట్‌లకు 1.50లక్షలు, దివిటీలు, పుట్నాలు తదితర విక్రయాలకు 20 వేల 500రూపాయలు వేలం వచ్చినట్లు తెలిపారు. ఈవేలం ఈ నెల 30వ తేదీ నుంచి ఏప్రిల్ 12 వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల ఏఓ శర్మ, చైర్మన్ రాములు, పాలకవర్గ సభ్యులు, మాజీ చైర్మన్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, లక్ష్మణ్, నర్సయ్య, సుదీర్‌రెడ్డి, నర్సయ్య, మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు. బెజ్జంకి ఆలయ ఆదాయం నుంచి ఎండోమెంట్‌కు లక్షల రూపాయలను ఏవిధంగా చెల్లించారంటూ గ్రామస్తులు ఎండోమెంట్ అధికారి శర్మను నిలదీశారు. గత ఉత్సవాల్లో టెంకాయల వ్యాపారి సుమారు 1.50 లక్షల రూపాయలు ఇవ్వకుండా వెళ్లినా ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించగా కోర్టు ద్వారా నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. ఆలయ కమిటీలో పాలకవర్గంలోని వారిని సభ్యులుగా ఎలా ప్రమాణస్వీకారం చేయించారని నిలదీశారు.

అర్హులందరికీ డబుల్ ఇళ్లు ఇవ్వాలి



నిరసన తెలుపుతున్న బాధితులు

గజ్వేల్‌రూరల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ ఇళ్లను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని ఐవోసీలో గల ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో సమగ్రమైన సర్వే నిర్వహించకుండా అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు డబుల్ ఇళ్లు కేటాయించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల బాధితులు పాల్గొన్నారు.

పంచాయతీలకు పురస్కారాల అందజేత



మిరుదొడ్డి(దుబ్బాక): సర్పంచ్‌లు, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీపీ సాయిలు, తదితరులు



దుబ్బాక: ప్రశంస పత్రాలు అందిస్తున్న ఎంపీపీ సంధ్య



గజ్వేల్‌రూరల్: అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌రూరల్: పోరాడి సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని, పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలే మారిపోయాయని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ పురస్కార్‌కు మండల పరిధిలోని 16 గ్రామాలు ఎంపికవగా గురువారం పట్టణంలోని ఐవోసీ(ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులను సన్మానించి అవార్డులను అందజేశారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ బెల్దె కృష్ణాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, ఎంపీడీవో, ఎంపీవో, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం అవార్డుల ప్రదానోత్సవానికి ఎంపీపీ మాలోతు లక్ష్మి హాజరయ్యారు. క్లీన్ అండ్ గ్రీన్ పంచాయత్, పావర్టీ ఫ్రీ పంచాయత్ పురస్కారాల అవార్డులకు ఎంపికైన చౌటపల్లి గ్రామ సర్పంచ్ గద్దల రమేశ్‌కు రెండు పురస్కారాలను ఆమె చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ కవికుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పంచాయతీలను ఆదర్శంగా నిలపాలి

హుస్నాబాద్‌రూరల్: గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. అవార్డులు పొందిన సర్పంచ్‌లను ప్రత్యేక అధికారి పి.మహేశ్ జ్ఞాపికలను అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కుమారస్వామి, ఎంపీఓ సత్యనారాయణ, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

15 గ్రామ పంచాయతీలకు 27 అవార్డులు

ములుగు(గజ్వేల్): ములుగు రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి, కొత్తూరు, బండతిమ్మాపూర్, మామిడ్యాల, అన్నసాగర్, ఆల్లీనగర్, కొక్కొండ, కొట్యాల, జప్తిసింగాయిపల్లి, గంగధార్‌పల్లి, వాగునూతి, దాసర్లపల్లి, అచ్చాయిపల్లి, చిన్నతిమ్మాపూర్, ములుగు గ్రామపంచాయతీలకు పారిశుధ్యం, స్వచ్ఛత, అభివృద్ధి వివిధ కేటగిరీల్లో ఎంపిక చేసిన 27 అవార్డులకు సంబంధించిన సర్టిఫికెట్లను సర్పంచ్‌లకు సన్మానం చేసి అందజేశారు. కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, ఎంపీపీ లావణ్యఅంజన్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి

మిరుదొడ్డి(దుబ్బాక): ప్రజాప్రతినిధులు, అధికారుల సమష్టి కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ గజ్జెల సాయిలు, మండల స్పెషల్ అధికారి గణేశ్ అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీలకు గురువారం అవార్డులను అందజేశారు. గ్రామ పంచాయతీల్లో అవార్డులు గెలుచుకున్న సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటయ్య, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, తహసీల్దార్ ఉదయశ్రీ, ఎంపీడీఓ రాజిరెడ్డి పాల్గొన్నారు.


దుబ్బాక: రాయపోల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీలకు ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో రాయపోల్ ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ యాదగిరి, ఏఎంసీ చైర్‌పర్సన్ లక్ష్మి, ఎంపీడీఓ మున్నయ్య, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి తదితరులున్నారు.

దౌల్తాబాద్‌లో..


దౌల్తాబాద్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంధ్య ఆధ్వర్యంలో ప్రశంస పత్రాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు రహీమోద్దీన్, ఎంపీడీఓ రాజేశ్, ఎంపీఓ సయ్యద్ గఫూర్, తదితరులున్నారు.

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని మండల పరిధిలోని నాగపురికి 4, వేచరేణి, చుంచనకోట, ముస్త్యాల గ్రామాలకు 3, వీరన్నపేట, శబాష్‌గూడెం, కొత్తదొమ్మాట, గుర్జకుంట గ్రామాలకు 2, దొమ్మాట, రాంపూర్, పోతిరెడ్డిపల్లి, ఆకునూరు, తాడూరు, కాశ గుడిసెలు గ్రామాలకు ఒక్కో ర్యాంకు చొప్పున వచ్చినట్లు ఎంపీడీఓ తారిక్‌అన్వర్, ఎంపీఈఓ మహబూబ్‌అలీలు తెలిపారు. మండల పరిధిలోని నాగపురి గ్రామానికి నాలుగు ర్యాంకులు వచ్చేలా కృషి చేసిన కార్యదర్శి సందీప్‌గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

దుబ్బాకరూరల్: దుబ్బాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పుష్పలత చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కైలాష్, ఎంపీడీఓ భాస్కరశర్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతి, తహసీల్దార్ సలీమ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చందసాగర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి పాల్గొన్నారు.



చేర్యాల(సిద్దిపేట): సర్పంచ్, కార్యదర్శులను సన్మానిస్తున్న ఎంపీడీఓ తదితరులు



హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్ సర్పంచ్ తరాల లతను సన్మానిస్తున్న అధికారులు